# సంక్షిప్త గాయత్రీ హవన - విధి

సంపాదకులు :

**బ్రహ్మవర్చస్**

ప్రకాశకులు :
**యుగ నిర్మాణ యోజనా**
**మధుర (ఉత్తర ప్రదేశ్)**

**Samkshiptha Gayathri Havanavidhi**

కాపీలు :
మొదటి ముద్రణ :

© ప్రకాశకులవి

**మూల్యము రూ. 10/**

కాపీలు ప్రాప్తిస్థానము: గాయత్రి చేతన మరియు ధ్యానకేంద్రము
అశ్వనిహౌస్‌దగ్గర, మూసాపేట,
హైదరాబాద్--500018
ఫోన్:040-23700722, 32986922,
09392506888

ముద్రణాలయము: శ్రీదత్తసాయి గ్రాఫిక్స్,
హైదరాబాద్

:



## ముందుమాట

గాయత్రి భారతీయ సంస్కృతికి తల్లి. యజ్ఞం భారతీయ ధర్మానికి తండ్రి. ఈ రెండింటి కలయికయే భారతీయ తత్వజ్ఞాన సమగ్ర స్వరూపము. వివేకమునకు, బుద్ధికి ప్రతినిధి అయిన గాయత్రి సద్భావనలకు, ఉన్నతమైన ఆలోచనలకు ప్రేరణనిస్తూ ఉంటుంది. యజ్ఞము ఆత్మ సంయమనాన్ని, ఉదార వ్యవహారాన్నీ ప్రేరేపిస్తూ ఉంటుంది. దీని ద్వారా సత్ప్రవృత్తులు, కర్తృత్వభావన వృద్ధిచెందుతాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంతరంగిక, బాహ్య జీవితాలను యజ్ఞపరంపరకు అనుకూలంగా మలచి ఉంచేదే గాయత్రీ యజ్ఞం. యజ్ఞంలో జరిగే కర్మకాండ ద్వారా జన మానసాన్ని మానవత్వం వైపు మళ్లించడానికి సహాయం లభిస్తుంది. భవిష్యత్తులో యజ్ఞ కార్యాన్ని విస్తరింపచేసినట్లైతే నవనిర్మాణానికి మార్గం సులభమౌతుంది.

గాయత్రీ యజ్ఞ పరంపరను ఇంకా ముందుకు తీసికొని పోవాలన్నా, లోకప్రియంగా మలచాలన్నా యజ్ఞంలోని కర్మకాండను సంక్షిప్తం చేసి విధి విధానాల యొక్క వివరణకు ఎక్కువ సమయం కేటాయించి సామాన్యులకు కూడా అవగాహన చేయిస్తే లోక శిక్షణ యొక్క ఉద్దేశ్యం పూర్తి అవుతుంది.

ఈ సంక్షిప్తీకరణ వలన తక్కువ సమయంలో గాయత్రీ యజ్ఞాన్ని పూర్తి చేయగలుగుతాము. మహిళా జాగరణ సాప్తాహిక సత్సంగాలలోనూ, యుగ నిర్మాణ శాఖలలోని సాప్తాహిక సత్సంగాలలోనూ సంక్షిప్త హవనక్రమమే సాధ్యమవుతుంది. యుగ నిర్మాణ శాఖలలో జరిగే సాప్తాహిక గోష్ఠులలో (సత్సంగాలలో) కూడా సంక్షిప్త హవనాన్ని నిర్వర్తించి చైతన్యాన్ని తీసికొని రావచ్చు. ఈ హవన ప్రక్రియ ద్వారా గోష్ఠులలో హవనం తరువాత మిగిలిన సమయాన్ని లోక శిక్షణ నిమిత్తం మరిన్ని ప్రవచనాత్మక కార్యాలకై వినియోగపరచవచ్చు.



శుభకార్యములు జరుపుకునే సమయంలో ప్రజలు గాయత్రీ యజ్ఞాన్ని చేసుకోవాలని కోరుకుంటారు కాని అధిక సమయాన్ని వెచ్చించలేక యజ్ఞ ప్రయత్నం మానుకుంటారు. అటువంటి పరిస్థితులలో ఈ సంక్షిప్తీకరణ అనుకూలంగా ఉంటుందని ఆశ. వ్యాఖ్యానానికి, నిర్వహణకి, వ్యవస్థకీ సంబంధించిన వివరాలు ఈ పుస్తకం ద్వారా పొందవచ్చని ఆశిస్తున్నాము.

**- బ్రహ్మవర్చస్**

Sandepani Ashrama, Ujjain



# భూమిక -Basis-Sriram gotra

Janaka uplifted rishis blood kalash to get Sita

## గాయత్రి యజ్ఞం - ఉపయోగాలు, ఆవశ్యకత

Sacrifice(tyaaga)

**భా**రతీయ సంస్కృతికి జన్మస్థానము జ్ఞాన గంగోత్రియైన గాయత్రి. భారతీయ ధర్మమునకు యజ్ఞము పిత. గాయత్రి సద్విచారమునకు, యజ్ఞము సత్కర్మకు ప్రతీకలు. ఈ రెండింటి సమ్మిళిత స్వరూపము గాయత్రీ యజ్ఞము. గాయత్రి సద్భావనలను, సత్ప్రవృత్తులను పెంపుచేసి మానవజాతి కళ్యాణముతోపాటు విశ్వశాంతిని కలుగచేస్తుంది.

యజ్ఞ శబ్దానికి అర్థాలు మూడు. 1. దేవపూజ, 2. దానము, 3. సంగతనము. యజ్ఞము యొక్క ప్రముఖ ఉద్దేశ్యము ధార్మిక ప్రవృత్తి గల జనులను సత్ప్రయోజనాల కోసం సంగఠిత పరచడం. ప్రస్తుత యుగానికి సంఘశక్తి అత్యంతావశ్యకం. పరాజితులైన దేవతలు తిరిగి విజయాన్ని సాధించడం కోసం ప్రజాపతి విడివిడిగా ఉన్న దైవీశక్తులను ఏకీకృతం చేశాడు. సంఘశక్తి రూపమున దుర్గను అవతరింప చేశాడు. దానితో దేవతల దశ మారిపోయింది. అవలీలగా విజయాన్ని సాధించారు. మానవ జాతి సమస్యలు తీరాలన్నా సామూహిక శక్తే కావాలి. ఏకాకులు, తమ గురించే ఆలోచించే వారు, ఒంటరి వ్యక్తులను దుర్బలురు మరియు స్వార్థపరులు అంటారు. నిజానికి గాయత్రి యజ్ఞం యొక్క లాభము సార్వజనికమైనది, జన సహయోగముతోనే సాధించదగినది.

యజ్ఞం అంటే త్యాగం, బలిదానం అని చెప్పవచ్చు. మనకు అత్యంత ప్రియమైన తినుబండారాలను, ఖరీదైన పుష్టికరమైన సుగంధ ద్రవ్యాలను అగ్నిలో వేస్తాము. వాటిని వాయువు, అగ్నిదేవత ద్వార విశ్వకళ్యాణం కొరకు ప్రకృతిలో పంచిపెట్టడం జరుగుతుంది. వాతావరణ కాలుష్యం నివారింపబడుతుంది. ఆ వాయువును పీల్చడం వలన అందరికీ ఆరోగ్యం కుదుటపడుతుంది. హవనం చేయబడిన పౌష్టిక పదార్థాలు వాయువులో కలసిపోతాయి. అటువంటి వాయువు అందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది. యజ్ఞసమయంలో ఉచ్చరింపబడే వేదమంత్రాల పవిత్ర ధ్వని తరంగాలు ఆకాశమంతటా వ్యాపిస్తాయి. వాటిద్వారా ప్రజల అంతరంగాలు సాత్విక భావాలతో నిండిపోతాయి. ఈ విధంగా తక్కువ ఖర్చు, ప్రయత్నంతో యజ్ఞకర్తలు విశ్వానికంతటికీ సేవ చేయగలరు.



వ్యక్తిగత ఉన్నతి కావాలన్నా, సామాజిక ప్రగతి కావాలన్నా త్యాగము, పరోపకారం, సహకారం అనే సత్ప్రవృత్తుల మీదనే ఆధారపడి ఉంటుంది. తన రక్త మాంసాలలో ఒక భాగాన్ని శిశువు నిర్మాణానికి ఇచ్చి, భయంకరమైన ప్రసవవేదనను సహించి, జన్మనిచ్చిన బిడ్డకు రక్తాన్నే పాలధారలుగా మార్చి తల్లి స్తన్యము కుడపకపోయినట్లైతే సృష్టిక్రమమే ఉండదు కదా! అందువల్లనే మానవ జన్మ అనేది యజ్ఞ భావన ద్వారా, యజ్ఞకర్మము ద్వారా మాత్రమే సంభవమని చెప్పబడింది. ఇదే విషయాన్ని గీతాకారుడు చక్కగా స్పష్టం చేశాడు. "ప్రజాపతి యజ్ఞాన్ని, మానవుని కవల పిల్లలుగా పుట్టించాడు. 'యజ్ఞంతోనే మానవుడు, మానవుని ద్వారానే యజ్ఞం' అన్నట్లు చక్కని వ్యవస్థను కలుగచేశాడు".

ఒకవేళ మానవుడు యజ్ఞ భావనను విడిచిపెట్టినట్లైతే దుర్బల శరీరంతో తనదైన అస్తిత్వాన్ని కోల్పోయి పశువులతో పోటీపడేవాడు. యజ్ఞభావనే మనిషి యొక్క ప్రగతికి మూలకారణము. ఇక ముందు సాధించబోయే ప్రగతికి కూడా ఆధారం ఈ యజ్ఞభావమే.

ప్రకృతి యజ్ఞపరంపరకు ప్రతిరూపం. సముద్రం ఉదార భావంతో మేఘాలకు నీటిని సరఫరా చేస్తుంది. మేఘాలు వాటిని మోసుకొనిపోయి అక్కడక్కడ వర్షించే బాధ్యతను నిర్వహిస్తాయి. నదులు, కాలువలు ప్రవహించుకుంటూ వచ్చి భూమిని తడిపి, ప్రాణికోటికి దప్పికను తీరుస్తాయి. వృక్షాలు, మూలికల మొక్కలు తమ తమ శక్తియుక్తులన్నింటినీ ఇతరులకోసమే వినియోగిస్తాయి. పువ్వులు, పండ్లు కూడా ఇతరుల కోసమే జీవిస్తాయి. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, వాయువు మొదలైనవన్నీ సొంత లాభం కోసం కాదు, పరుల కోసమే క్రియాశీలంగా ఉన్నాయి. శరీరంలోని అవయవాలన్నీ కూడా సొంతం కోసం శ్రమపడకుండా పూర్తి శరీరానికే మేలును కలిగిస్తున్నాయి. ఈ విధంగా ఆ పరాత్పరుని సృష్టిలో ఏ చిన్నదానిని పరిశీలించినా కూడా అది యజ్ఞమయమే. ఈ యజ్ఞభావనను ప్రక్కకు పెట్టినట్లైతే అందమైన ఈ సృష్టిసర్వం కురూపిగానూ, ప్రగతి వినాశనంగానూ మారుతుంది. అందుకే ఋషులన్నారు, "ఈ సంసార చక్రానికి యజ్ఞమే ఇరుసుగా పనిచేస్తుంది. ఇరుసు విరిగిన బండి ముందుకు పోజాలదు కదా!"



science of sacrifice

## యజ్ఞ విజ్ఞానం

**మం**త్రాలలో అనేక శక్తుల ప్రవాహం ఇమిడి ఉంటుంది. స్వర సమ్మేళనం ద్వారా అనేక రాగాలు పుట్టుకొచ్చినట్లు మంత్రోచ్చారణ మరియు విశిష్ట ధ్వని తరంగాలు విశ్వవ్యాపకమైన ప్రకృతిని, సూక్ష్మ జగతిని మరియు ప్రాణుల స్థూల సూక్ష్మ శరీరాలన్నింటిని ప్రభావితం చేస్తాయి.

యజ్ఞం ద్వారా పైకి లేచిన ధూమం వాయుమండలములో వ్యాపిస్తుంది. హానికారకమైన అనేక సూక్ష్మక్రిములను నశింపచేస్తుంది. ఈ క్రియ ముందు డి.డి.టి, ఫినాయిలు మొదలైనవన్నీ దిగదుడుపే. యజ్ఞం ద్వారా సామాన్య వ్యాధులనే కాకుండా మహమ్మారిని సైతం దూరం చెయ్యవచ్చు. మందుల ద్వారా కొంతమందిని, కొన్నిచోట్ల మాత్రమే బాగుచేయగలం. కాని యజ్ఞ ధూమం సర్వత్రా వ్యాపించడం వల్ల ప్రయత్నం చేయని అనేక ప్రాణులను కూడా సంరక్షిస్తుంది. కేవలం మానవులనే కాదు పశువులను, పక్షులను, వృక్షజాతిని, సమస్త ప్రాణికోటికీ యజ్ఞం ఆరోగ్యంతో రక్షణనిస్తుంది.

యజ్ఞం నుండి వెలువడిన వేడిమి మానవుని అంతరంగంలో దైవత్వాన్ని ముద్రిస్తుంది. యజ్ఞాలు జరిగిన ప్రదేశము సంస్కారవంతమై, అందులో అడుగుపెట్టిన ప్రతి ఒక్కరిపై చిరకాలం వరకు ప్రభావం చూపుతూండేది. పూర్వకాలంలో ఎక్కువగా యజ్ఞాలు జరిగే స్థలాలనే తీర్థస్థలాలుగా నిర్ణయించేవారు. మహిళలు, చిన్నపిల్లలు, గర్భిణులు ఎవరైనా సరే యజ్ఞస్థలాన్ని దర్శించి, స్పృశించి పునీతులయ్యేవారు. తల్లితోపాటు గర్భంలో ఉన్న బిడ్డ కూడా సంస్కారాన్ని పొందేది. వారు సుసంస్కారయుతులు అగుటకు యజ్ఞీయ వాతావరణము ఎంతగానో తోడ్పడుతుంది.

దుర్బుద్ధి, దుర్విచారము, మరియు దుర్గుణాలతో నిండి ఉన్న హృదయాలు కూడా యజ్ఞంతో సంస్కరింపబడతాయి. అందుకే యజ్ఞాన్ని "పాపనాశిని" అన్నారు. యజ్ఞంవలన సంస్కరించబడిన హృదయాల వల్ల జీవితం ప్రతిక్షణం స్వర్గసౌఖ్యాన్ని అందిస్తుంది. అందువల్లనే యజ్ఞాన్ని స్వర్గాన్ని ప్రసాదించేదిగా చెప్తారు.

యజ్ఞంలో ఉన్న ధర్మ ప్రక్రియ పాల్గొన్న వారి ఆత్మను ఆవరించి ఉన్న మాలిన్యాలన్నిటిని దూరముచేస్తుంది. దాని వలన త్వరితగతిలో ఈశ్వరీయ ప్రకాశం మేల్కొంటుంది. యజ్ఞము వలన ఆత్మలో బ్రాహ్మణ తత్వం, ఋషి



తత్వం మేల్కొని దినదినాభివృద్ధి చెందుతాయి తద్వార ఆత్మ పరమాత్మలో లీనమైపోయే పరమలక్ష్యం సులభంగా నెరవేరుతుంది. రెండు ఇనుప ముక్కలను అతికించాలంటే అగ్ని అవసరమౌతుంది, అలాగే ఆత్మ పరమాత్మలను కలపాలంటే యజ్ఞాగ్ని కావాలి. యజ్ఞం వల్లనే బ్రాహ్మణత్వం లభిస్తుంది. బ్రాహ్మణత్వం పొందాలంటే జీవితంలోని మూడవవంతు సమయమును యజ్ఞకర్మకి అర్పితం చేయాలి. మనుషుల అంతఃకరణాలలో అంత్యజ వృత్తి నశించి, బ్రాహ్మణత్వము పాతుకుపోవాలంటే వాతావరణము యజ్ఞమయము కావలసి ఉన్నది.

విధిపూర్వకంగా యజ్ఞం చేసినట్లైతే మానసిక దుర్గుణాలు, దోషాలు నశించి, సద్భావనలు వృద్ధిపొందుతాయి. అంతఃశత్రువులైన కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సరములు, ఈర్ష్యా ద్వేషములు, పిరికితనము, కాముకత్వము, సోమరితనము, ఆవేశము, సంశయము మొదలగు మానసిక ఉద్వేగముల చికిత్సకి యజ్ఞమొక విశ్వసనీయమైన పద్ధతి. శరీరంలోని అసాధ్యమైన రోగాలు కూడా యజ్ఞం వలన దూరమౌతాయి.

అగ్నిహోత్రం వలన భౌతిక లాభాలు కూడా కలుగుతాయి. మనం వాయువును మలమూత్రాల ద్వారా, పరిశ్రమలలోని విషపదార్థాల ద్వారా కలుషితం చేస్తూ ఉంటాం. కలుషిత వాయువు వలన రోగాలు విస్తరిస్తాయి. వాయువుని ఎంత కలుషితం చేస్తామో అంతే పరిశుభ్రం చేయాల్సిన బాధ్యత మనకుంది. యజ్ఞాల ద్వారా వాతావరణ కాలుష్యం నివారింపబడుతుంది. ఈ విధంగా 'సార్వజనిక స్వస్థత' అనే ప్రయోజనం నెరవేరుతుంది.

యజ్ఞధూమం ఆకాశంలో వ్యాపించి ఎరువు రూపంలో మేఘాలతో కలిసిపోతుంది. ఆ ఎరువు వర్షపు నీటితో కలసి భూమి మీదకు చేరుకుంటుంది. అటువంటి నీటి వలన పంటలు పుష్కలంగా పండుతాయి. వృక్షాలు, వనమూలికల మొక్కలకు పుష్టి చేకూరుతుంది. మంత్రోచ్చారణ ద్వారా వెలువడిన ధ్వని యజ్ఞాగ్నితో కలిసి చాలా దూరం వరకు వ్యాపించిపోతుంది. ఆ ధ్వని తరంగాలు మానవుని మానసిక సమస్యలను పరిష్కరిస్తాయి. ఈ రకంగా యజ్ఞం శారీరిక, మానసిక చికిత్సలకు ఉపయోగపడుతుంది.

అనేక ప్రయోజనాల కొరకై, అనేకమైన పద్ధతులతో అనేక రకాల యజ్ఞాలు చేస్తూ ఉంటాము. దశరథుడు పుత్రకామేష్టి చేసి నలుగురు పుత్రరత్నాలను పొందాడు. అగ్నిపురాణంలోను, ఉపనిషత్తులలోను వర్ణించబడిన పంచాగ్ని విద్యయందు దీని

రహస్యం విస్తారంగా చెప్పబడింది. విశ్వామిత్రుడు మొదలైన ఋషులు ప్రాచీన కాలంలో రాక్షసుల ఆగడాలను నివారించేందుకై పెద్ద పెద్ద యజ్ఞాలు చేశారు. అటువంటి ఒక యజ్ఞాన్ని రక్షించేందుకు రామలక్ష్మణులను వెంటబెట్టుకు వచ్చాడు. లంకా యుద్ధం ముగిసిన తర్వాత శ్రీరాముడు 10 అశ్వమేధ యజ్ఞాలను చేశాడు. మహాభారతంలో కృష్ణుడు కూడా పాండవులచేత మహాయజ్ఞాన్ని నిర్వహింపచేశాడు. వాటి ఉద్దేశ్యము యుద్ధ జనిత వాతావరణములోని అసురతను నివారించడం. ఆకాశంలో ఆసురీ వాతావరణం వ్యాపించినపుడు, యజ్ఞ ఉపచారానికి మించిన సమాధానము లేదు. రెండు ప్రపంచ యుద్ధాలు జరిగినందువల్ల జనంలో స్వార్థం పెరగడం వల్ల వాతావరణంలో మళ్ళీ అటువంటి విక్షోభం ఉత్పన్నమైనది. నేటి పరిస్థితికి పరిష్కారంగా యజ్ఞ ప్రక్రియను పునర్జీవితము చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

Invocation of sacrifice

## యజ్ఞీయ ప్రేరణలు

యజ్ఞ ప్రక్రియ వెనుక ప్రాపంచిక, లౌకిక, సుఖ సమృద్ధులను పొందడానికి కావలసిన విజ్ఞాన సమ్మత పరంపర సన్నిహితమై ఉన్నది. అందులోనే దైవీ శక్తుల ఆవాహన, పూజనముల మంగళమయ సమావేశమున్నది. లోకశిక్షణకై ప్రచురణలు సిద్ధంగా ఉన్నాయి. చిన్న పిల్లలకు రంగు రంగుల పూసలు కూర్చిన పలకలతో గణితం నేర్పించిన విధంగా యజ్ఞప్రక్రియ ద్వారా మన జీవన నీతి యజ్ఞభావంతోనే ముడివడి ఉండాలి అన్న సత్యాన్ని ప్రజలకు బహుసుందరంగా బోధించడం జరుగుతోంది. యజ్ఞాలు చేస్తూ, పరమార్ధ పరాయణులవుతూ, జీవితాన్ని యజ్ఞ పరంపరలోకి మరల్చుకోవచ్చు. మన జీవితము యజ్ఞముతో సమానమైన పవిత్రత, ప్రఖరత, ప్రకాశముతో నిండి ఉండాలి. గంగాస్నానం చేసినప్పుడు పవిత్రత, శాంతి, శీతలత, ఆర్ద్రత హృదయంగము అగుటకు ప్రేరణ కలిగినట్లే యజ్ఞం వలన తేజము, ప్రఖరత, పరమార్థ పరాయణత, ఉత్కృష్టత పెంచడానికి ప్రశిక్షణ లభిస్తుంది. యజ్ఞప్రక్రియ జీవిత యజ్ఞానికి రిహార్సల్ వంటిది. మనకు లభ్యమయ్యే ఖరీదైన వస్తువులు నెయ్యి, చక్కర, ఓషధులు, బాదాం వంటి ఎండిన ఫలాలు మొదలైన వాటిని పరమార్థం కొరకే హవనం చెయ్యాలి. అదేవిధంగా మన ప్రతిభ, విద్య, బుద్ధి, సమర్థత మొదలైన వాటిని లోక కల్యాణానికే వినియోగించాలి. ఈ పద్ధతిని అనుసరించినవారు కేవలం సమాజ కల్యాణానికేకాక తమ జీవితాలను కూడ ధన్యం చేసుకుంటారు. ప్రపంచంలో ఎంతోమంది మహాపురుషులు ఈ



విధంగానే దైవత్వాన్ని సంతరించుకున్నారు. ఉదారత, త్యాగము, సేవ, పరోపకారం అలవరచుకున్న వారు మాత్రమే జీవితాన్ని సార్థకం చేసుకుని శ్రేయస్సును ఆనందమును పొందగలుగుతారు.

ఋగ్వేదంలో యజ్ఞాగ్నిని 'పురోహితుడు' అని చెప్పారు. ఆయన చెప్పిన మార్గంలోనడుచుకుంటే ఇహపరాలను రెండింటినీ జయించవచ్చును. యజ్ఞపురోహితుడు నేర్పిన సూత్రాలు ఇవి.

1. మనం అతి విలువైన పదార్థాలను అగ్నిలో హవనం చేస్తాం. అగ్నివాటిని దాచి ఉంచుకోదు. అనేకమందికి ఉపయోగించడం కోసం వాయుమండలమంతా వ్యాపింపచేస్తుంది. భగవంతుడు ప్రసాదించిన శక్తులనన్నింటిని ఏ విధంగా సమాజం కొరకే వినియోగించాలో యజ్ఞపురోహితుడు తన ఆచరణ ద్వారా నేర్పుతున్నాడు. మనకున్న విద్యను, సంపదను, ప్రతిభ మొదలైన విభూతులను మనకొరకు కొద్దిగానూ, లోకకళ్యాణానికై ఎక్కువగానూ వినియోగించాలి.
2. అగ్నిలో ఏ పదార్థాన్ని వేసినా అగ్ని దానిని తిరస్కరించదు. ఆప్యాయతగా తనలో లీనం చేసికుంటుంది. అదే విధంగా వెనుక పడిన వ్యక్తి లేక తక్కువస్థాయి వ్యక్తి మన దగ్గరకు వస్తే ఆతనిని కూడ మనతో సమానంగా మార్చగలిగే ఆదర్శాన్ని పెంపొందించుకోవాలి.
3. అగ్ని జ్వాల ఎంత కష్టం వచ్చినప్పటికీ క్రిందికి చూడదు. ఊర్ధ్వముఖంగానే సాగిపోతుంది. అదే విధంగా మనం కూడా ఎన్ని బాధలు కలిగినా, ఎన్ని ప్రలోభాలు ఎదురైనా మన ఆలోచనలను, పనులను హీనస్థితికి దిగజార్చకూడదు. విషమ పరిస్థితులలోనూ మన సంకల్పాన్ని, మనోబలాన్ని కోల్పోకుండా అగ్ని శిఖ లాగా ఉన్నతికి ఎదగాలి.
4. అగ్ని నిలిచి ఉన్నంత కాలం వేడిమిని, ప్రకాశాన్ని కోల్పోదు. అదే విధంగా మనం కూడా మన ప్రవర్తనలోని చురుకుదనాన్ని, ధర్మపరాయణత అనే ప్రకాశాన్ని విడిచి పెట్టకూడదు. కర్తవ్య నిష్ఠను పురుషార్థాన్నీ జీవితాంతం విడవకూడదు.
5. యజ్ఞాగ్ని భస్మాన్ని లలాటం మీద ధరించే సమయంలో మనం ఈ విధంగా భావించాలి. "మానవ జీవితం కూడా అంతమైన తరువాత పిడికెడు భస్మంగా మారిపోక తప్పదు. అందువలన మరణాన్ని దృష్టిలో పెట్టుకుని



జీవితాన్ని సదుపయోగం చేసుకోవాలి."

మన దగ్గరున్న కొద్దిపాటి వస్తువులను హవనం చేసి, సూక్ష్మ వాయు రూపాన్నిస్తున్నాము. జడ, చేతన, ప్రాణికోటికే కాక తనవారు - పరాయివారు, మిత్రులు - శత్రువులు అన్న భేదం లేకుండా అందరికీ శ్వాసరూపంలో గుప్తదానం జరుగుతోంది. ఎవరు దానం చేస్తున్నారో కూడా తెలియకుండా అన్ని ప్రాణులు పౌష్టిక తత్వాలను, శ్రేష్ఠమైన బ్రహ్మభోజనాన్ని ప్రతిఫలంగా పొందుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని పొందుతున్నాం.

యజ్ఞం సామూహికతకు ప్రతీక. ఇతర ఉపాసనలు, ధర్మకార్యములు ఒంటరిగానే చేసుకోవచ్చు, చేయించవచ్చు. కాని యజ్ఞం సామూహికంగా చేసుకునే కార్యం. దీనికి అనేక మంది సహకారం అవసరం. యజ్ఞ కార్యము వల్ల సామూహికత, సహకారత, ఐక్యత లాంటి భావనలు వికసిస్తాయి.

ప్రతి ఒక్క శుభకార్యంలోను, ప్రతి ఒక్క పండుగలోను యజ్ఞం చేయాలి. యజ్ఞం భారతీయ సంస్కృతికి తండ్రి. యజ్ఞం భారతదేశంలో ప్రాచీన కాలంనుండి గౌరవింపబడుతున్న వైదిక ఉపాసన. ధార్మిక ఐక్యత, భావనాత్మక ఐక్యత కలుగడానికి సర్వసామాన్య సాధన యొక్క ఆశ్రయము చేసుకోవడం ఎంతో దూరదృష్టితో కూడిన విషయము.

గాయత్రి సద్బుద్ధినిచ్చే దేవత. సత్కార్యాలను చేయించే తండ్రి యజ్ఞమైతే సద్భావాలను, సత్ప్రవృత్తులను కలిగించే తల్లి గాయత్రి. వీరిరువురు ఏ కోణం నుండి చూచినా సమర్థవంతంగా విజాయాలను ప్రసాదిస్తారు. గాయత్రీ యజ్ఞం చేసే విధానం చాలా సులభం. అందరికీ ఆకర్షణీయంగానూ, ఆసక్తికరంగానూ ఉంటుంది. దుర్జనుల మనసుల్లో పరివర్తన తేవడానికి గాయత్రీ మహామంత్రం అద్భుతంగా పనిచేస్తుంది.

ధర్మప్రయోజనాలను సాధించడం కోసం గ్రామాల్లో, నగరాలలో, ఇతర క్షేత్రాల్లో జన సమీకరణ చేయాలంటే యజ్ఞాల అవసరం ఎంతైనా ఉంది. అయితే యజ్ఞాలు సక్రమంగా విధివిధానం తప్పకుండా చెయ్యాలి. అపక్రమంగా చేసినట్లైతే యజ్ఞం ద్వారా రావాల్సిన శక్తితో పాటు ధనం కూడా వ్యర్థమైపోతుంది. అందువల్ల శ్రద్ధగా, తెలివిగా నర్వహించాలి. అప్పుడే అందరి చేత ఆకర్షించబడుతుంది.

అన్ని కర్మకాండలయందును, ధర్మానుష్ఠానములయందును, సంస్కార పర్వములందును యజ్ఞం తప్పనిసరి. విధివిధానాలు మరియు ప్రయోజనము



యొక్క అవగాహన వల్ల ఆ ధర్మానుష్ఠానాల ఉద్దేశ్యం చాలావరకు నెరవేరుతుంది.

విశ్వకల్యాణాన్ని, జనజాగరణను, వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకుని యజ్ఞం తప్పక చేయాల్సి ఉంటుంది. సంస్కారాలు మరియు పండుగలలో కూడా యజ్ఞము ప్రధాన పాత్ర వహిస్తుంది. ప్రతి భారతీయ ధర్మానుయాయి కూడా యజ్ఞప్రక్రియతో పరిచితుడై ఉండాలి. దీని యొక్క వర్ణన క్రింద ఇవ్వబడినది.

## యజ్ఞానికి కావలసిన సామగ్రి
### (ఒక కుండీయ యజ్ఞానికి)

**1. ధాతు పాత్రలు :**

| | | | |
|---|---|---|---|
| 1. | హవన సామగ్రి కొరకు చిన్న పళ్లాలు | - | 8 |
| 2. | నేతికొరకు పెద్ద కప్పు | - | 1 |
| 3. | చిన్న కప్పు | - | 1 |
| 4. | నీటి కలశం మూతతో సహా | - | 1 |
| 5. | దీపారాధన కుంది పూజ కొరకు | - | 1 |
| 6. | హారతి కోసం ప్రమిద | - | 1 |
| 7. | పంచపాత్రలు | - | 9 |
| 8. | చెంచాలు | - | 9 |
| 9. | హవన సామగ్రిపెట్టుకోవడానికి బక్కెట్టు | - | 1 |
| 10. | నేతిగిన్నె, పూజాసామగ్రి పెట్టుకోవడానికి పళ్లాలు | - | 2 |
| 11. | పూజాసామగ్రి పెట్టుకోవడానికి చిన్నపళ్లెం | - | 1 |
| 12. | అగరుబత్తీలు గుచ్చే స్టాండ్ | - | 1 |
| 13. | నీటి చెంబు | - | 1 |

**2. హారతికి సామాను :**

1. శంఖము 2. గంట 3. కంచువాయిద్యము 4. గజ్జెలుగల వాద్యవిశేషం.

**3. ఇతరములు :**

1. రంగువేయబడిన, పెద్దదైన మట్టి కలశం, 2. రవికగుడ్డచుట్టిన కొబ్బరి కాయ, 3. కలశం క్రిందవేయడానికి చదరపు బట్ట, 4. కలశం పెట్టడానికి మామిడి

ఆకులు, 5. కలశపు కంఠానికి చుట్టడానికి తోరపుదారం లేక పూలమాల. 6. విసనకర్ర 7. అగ్గిపెట్టె.

**4. కొయ్యపాత్రలు :**

1. ప్రణీత, 2. ప్రోక్షణి, 3. స్రువా 4. స్రుచి, 5. స్ఫ్యయ,

**5. ఆసనములు :**

1. యజ్ఞకర్తల కొరకు - 9
2. కార్యప్రముఖునకు - 1
3. నాలుగు కోళ్లుగల చిన్న టేబుల్- 1
4. దీపాన్ని రక్షించుకోవడానికి గాజుతో కూడియున్న గుండ్రని పెట్టె - 1, దేవతల చిత్రపటాలు
5. దేవతల చిత్రపటాలు (గాజుతో ఫ్రేమ్ కట్టినవి లేదా లామినేషను చేసినవి).
6. టేబుల్ మీద పరవడానికి పసుపు రంగు వస్త్రం.

**6. పూజా సామగ్రి :**

1. బియ్యము, 2. కుంకుమ, 3. అగరబత్తీలు, 4. ప్రత్తి - వత్తులు, 5. అగ్గిపెట్టె, 6. కర్పూరము, 7. గంధపుచెక్క, సాన, (గంధపుపొడి), 8. పటికబెల్లం 9. తోరాలకు దారం (రక్షాసూత్రాలు), 10. స్విష్టకృతహోమానికి తీపివంటకం, 11. పూర్ణాహుతికొరకు ఎండుకొబ్బరి చెక్క లేక పచ్చివక్క, 12. హారతి కొరకు పిండితో చేసినకుందులు, నెయ్యి, వత్తి (ఐదులేక అంతకంటె ఎక్కువ సంఖ్యలో), 13. వచ్చిన వారి సంఖ్యను బట్టి యజ్ఞోపవీతాలు, 14. ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి, చక్కెర, తులసిదళాలు కలిపిన పంచామృతాలు మొదలైనవి.

దీని క్రమానుసారంగా పెంచుకుంటూ ఎన్ని కుండములతో నైనా చేసికొనవచ్చు.

**7. కలశయాత్రకు, స్థాపనకు :**

పసుపు పచ్చ, ఎరుపు, ఆకుపచ్చ, నలుపు రంగులతో అలంకరించబడిన కలశాలను స్థానిక అవసరాన్ని బట్టి ఎన్ని కావాలో అన్నింటిని సిద్ధపరచుకొని కలశయాత్రచేయాలి. 2 $^1/_2$ లేక 2 అడుగుల పొడవు వెడల్పుగల చిన్న చిన్న బల్లలు అయిదింటిని సిద్ధపరచుకోవాలి. ఆ బల్లలకు తగిన విధంగా పసుపుపచ్చ బట్టను పరవాలి. ఎర్రబట్ట చుట్టబడిన కొబ్బరి కాయలనుంచిన కలశాలను



అలంకరించిన బల్లలపై స్థాపన చేయాలి.

కుండముల సంఖ్యననుసరించి సామగ్రిని పెంచి తెచ్చుకోవాలి.

## సంకేత వివరణము

| | | |
|---|---|---|
| ఆశ్వ. గృ. సూ. | - | ఆశ్వలాయనగృహ్యసూత్రం |
| మా. గృ. సూ. | - | మానవ గృహ్య సూత్రం |
| పా. గృ. సూ. | - | పారస్కర గృహ్య సూత్రం |
| గో. గృ. సూ. | - | గోభిల గృహ్యసూత్రం |
| లౌ. స్మృ | - | లౌగాక్షి స్మృతి |
| బృహ. 3 | - | బృహదారణ్యక ఉపనిషత్తు |
| అథర్వ | - | అథర్వవేదం |
| గు.గీ. | - | గురుగీత |
| సం.ప్ర. | - | సంధ్యా ప్రయోగ్ |
| తై.ఆ. | - | తైత్తరీయ ఆరణ్యకం |

మంత్రాలకు క్రింద కేవలం అంకెలు వ్రాయబడినవి. అవి అన్నియు యజుర్వేదములోనివే.

## గురు ఈశవందనా

మొట్టమొదట మనం గురుసత్తాకు నమస్కరించి ఆయన నిర్దేశాలను-అనుశాసనాలను అర్థంచేసికొని ఆచరించడానికి తగిన నేర్పును, ఓర్పును ప్రసాదించమని ప్రార్థిస్తాము. సరస్వతీమాత మనయొక్క వాణిని అదుపులోనుంచి సంస్కరిస్తుంది. శబ్దమును అంతఃకరణను ప్రభావితం చేయడానికై ప్రాణంతో నింపుతుంది. భగవానుడైన వేదవ్యాసుడు బాధ్యతను నిర్వహింప గల సామర్థ్యాన్ని కలుగచేస్తాడు. సాధకులు, యాజకులు చేతులు జోడించి కూర్చోవాలి.

**గురు :** **ఓం బ్రహ్మానందం పరమసుఖదం, కేవలం జ్ఞానమూర్తిం,**
**ద్వంద్వాతీతం గగనసదృశం, తత్త్వమస్యాది - లక్ష్యమ్ ॥ 1 ॥**
**ఏకం నిత్యం విమలమచలం, సర్వధీసాక్షిభూతం,**
**భావాతీతం త్రిగుణరహితం, సద్గురుం తం నమామి ॥ 2 ॥**



**అఖండానందబోధాయ, శిష్యసంతాపహారిణే,**
**సచ్చిదానందరూపాయ, తస్మైశ్రీ గురవే నమః॥ ॥3॥(గురు.గీ.67)**

**సరస్వతి: లక్ష్మీర్మేధా ధరాపుష్టిః, గౌరీ తుష్టిః ప్రభా ధృతిః।**
**ఏతాభిః పాహి తనుభిః, అష్టాభిర్మాం సరస్వతి॥ 1 ॥**
**సరస్వత్యై నమో నిత్యం, భద్రకాల్యై నమో నమః।**
**వేద వేదాన్తవేదాంగ, విద్యాస్థానేభ్య ఏవ చ ॥2॥**
**మాతస్త్వదీయ- పదపంకజ - భక్తియుక్తా,**
**యే త్వాం భజన్తి నిఖిలా - నపరాన్విహాయ।**
**తే నిర్జరత్వమిహ యాన్తి కలేవరేణ,**
**భూవహ్నివాయు - గగనాంబు - వినిర్మితేన ॥3॥**

**వ్యాసుడు: వ్యాసాయ విష్ణురూపాయ, వ్యాసరూపాయ విష్ణవే।**
**నమో వై బ్రహ్మనిధయే, వాసిష్ఠాయ నమో నమః ॥1 ॥**
**నమో2స్తు తే వ్యాస విశాలబుద్ధే, ఫుల్లారవిందాయతపత్రనేత్ర।**
**యేన త్వయా భారతతైలపూర్ణః ప్రజ్వాలితో జ్ఞానమయః ప్రదీపః।**
**- బ్ర.పు.245/7/11**

## సాధనాది పవిత్రీకరణమ్

ఉన్నత ఫలితాలనాశించి చేసే సత్కర్మలు యథాశక్తి పవిత్రంగా నిర్వహింపబడాలి. దానికుపయోగించే సాధన సామగ్రి కూడా పవిత్రంగా ఉండాలి. యజ్ఞం, సంస్కారాలు మొదలైన పనులలో ఏయే ఉపకరణాలను వాడుతుంటామో వాటిలో కూడా దైవత్వాన్ని ఆపాదింప చేయాలి. ఒక ప్రతినిధి నీటిపాత్రను చేత బట్టినిలబడాలి. సాధన సామగ్రి మీద మంత్రం చదువుతూ నీటిని చల్లాలి. పూర్తిగా సామగ్రి పవిత్రమైనట్లుగా భావించాలి.

**ఓంపునాతి తే పరిస్రుత్ గ్వం, సోమ గ్వం సూర్యస్య దుహితా,**
**వారేణ శాశ్వతా తనా। 19.4**



**ఓం పునన్తు మా దేవజనాః, పునన్తు మనసా ధియః।**
**పునన్తు విశ్వా భూతాని, జాతవేదః పునీహి మా। 19.39**
**ఓం యత్తే పవిత్రమర్చిషి, అగ్నే వితతమన్తరా।**
**బ్రహ్మ తేన పునాతు మా ॥ 19.42**
**ఓం పవమానః సో అద్య నః, పవిత్రేణ విచర్షణిః।**
**యః పోతా స పునాతు మా। - 19.42**
**ఓం ఉభాభ్యాం దేవ సవితః, పవిత్రేణ సవేన చ।**
**మాం పునీహి విశ్వతః ॥ - 19.43**

## మంగళాచరణం

ప్రధాన యాజకుడు అక్షతలు, పూలు తీసికొని నిలబడాలి. అందరిమీద మంత్రంతోపాటు పుష్పాక్షతలను చల్లాలి. దేవతలు ఆశీర్వాద వర్షాన్ని కురిపిస్తున్నట్లు అందరూ భావించాలి. దేవత్వాన్ని ధరించినందువల్ల నిర్వాహక శక్తి పెరుగుతున్నట్లు భావించాలి.

**ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవా,**
**భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః।**
**స్థిరైరంగైసుష్టు వాగ్ంం సస్తనూభిః,**
**వ్యశేమహి దేవ హితం యదాయుః॥ - 25.21**

## పవిత్రీకరణం

దేవ శక్తులన్నీ పవిత్రతనే కోరుకుంటాయి. శరీరం, మనస్సు ఆచరణ, ప్రవర్తన పవిత్రంగా ఉన్నవారినే దేవతలు ఇష్టపడతారు. అందువలన యజ్ఞం లాంటి కార్యాలలో లగ్నం అయినప్పుడు మన శరీరాన్ని మనసును పవిత్రం చేయాలి. ఎడమచేతిలో నీటిని తీసుకొని, కుడిచేతితో మూసి పెట్టి మంత్రం చదువుకోవాలి. ఆ మంత్రించిన జలాన్ని శరీరమంతటా చిలకరించుకోవాలి. మనం పవిత్రం అవుతున్నట్టు భావించాలి.

**ఓం అపవిత్రః పవిత్రో వా, సర్వావస్థాం గతోపి వా।**

**యః స్మరేత్పుండరీకాక్షం సబాహ్యాభ్యంతరః శుచిః।**

**ఓం పునాతు పుండరీకాక్షః, పునాతు పుండరీకాక్షః, పునాతు ॥**

## ఆచమనం Agni - Swaha

వాక్కు, మనస్సు, అంతఃకరణము శుద్ధి కావడానికి మూడు సార్లు ఆచమనం చేయాలి. మంత్రపూతజలంతో మూడింటికి భావస్నానం చేయించబడుతుంది. ప్రతి మంత్రంతో పాటు ఒక ఆచమనం చేయాలి.

**ఓం అమృతోపస్తరణమసి స్వాహా ॥1॥**

**ఓం అమృతాపిధానమసి స్వాహా ॥2॥**

**ఓం సత్యం యశః శ్రీర్మయి, శ్రీః శ్రయతాం స్వాహా ॥3॥**

(- అశ్వ. గృ.సూ. 1.24. మా. గృ.సూ.1.9)

## శిఖావందనం Pineal gland

మస్తిష్కం మంచి ఆలోచనలకు కేంద్రం. ఇందులోకి దైవీ భావనలు ప్రవేశించాలి. ఎడమచేతిలోనికి నీటిని తీసికొని కుడిచేతి అయిదు వ్రేళ్ళను తడిపి మంత్రం చదువుతూ శిఖాస్థానాన్ని స్పృశించాలి. మస్తిష్కంలోనికి దైవీభావనలు, మేధాశక్తి, తేజస్సు ప్రవేశిస్తున్నట్లు భావించాలి.

**ఓం చిద్రూపిణి మహామాయే, దివ్యతేజః సమన్వితే।**

**తిష్ఠ దేవి శిఖామధ్యే, తేజోవృద్ధిం కురుష్వ మే॥**

## Ida-Pingala ప్రాణాయామః

రెండు చేతులను ఒడిలో పెట్టుకోవాలి. రెండు ముక్కు రంధ్రాల నుండి శ్వాసను పీల్చుకోవాలి. కొద్దిసేపు పీల్చిన శ్వాసను నిలిపి ఉంచాలి. మెల్లగా బయటకు వదలాలి. శ్వాసను పీల్చేటప్పుడు భూమిపైన వ్యాపించి యున్న ప్రాణశక్తి, శ్రేష్ఠతత్వాలు శ్వాసతోపాటు మనం పీలుస్తున్నట్లుగా, భావించాలి. శ్వాసను నిలిపినప్పుడు ఆ ప్రాణ శక్తి, దివ్యశక్తి మరియు శ్రేష్ఠత్వం మన రోమ రోమములకు



ప్రవేశించిందని భావించాలి.శ్వాసను వదిలేటప్పుడు శ్వాసతోపాటు మనలోని దుర్గుణాలను బయటకు పంపివేస్తున్నట్లు భావించాలి. మంత్రంతోపాటు శ్వాసక్రియను నడపాలి.

**ఓంః భూః, ఓంభువః, ఓం స్వః, ఓం మహః, ఓం జనః,**

**ఓం తపః, ఓం సత్యమ్। ఓం తత్సవితుర్వరేణ్యం**

**భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్।**

**ఓం ఆపోజ్యోతీరసోఽమృతం బ్రహ్మ భూర్భువః స్వః ఓం।**

- తై. ఆ. 10.27

## న్యాసః Purification

శరీరమునందలి అతి మహత్వపూర్ణమైన అంగాలలో పవిత్రత అనే భావనను నింపాలి. వాటిలో ఉన్న దివ్య చైతన్యాన్ని జాగృత పరచడమే న్యాసం యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఎడమచేతిలోనికి నీరుతీసికొని, కుడిచేతి ఐదువ్రేళ్ళను తడిపి క్రింద చెప్పిన అంగాలను ఎడమనుండి కుడికి స్పృశించాలి. అన్ని అంగాలలోను దైవత్వం యొక్క స్థాపన జరుగుతున్నట్టు భావించాలి.

**ఓం వాఙ్మే ఆస్యేఽస్తు (రెండు పెదవులు)**

**ఓం నసోర్మే ప్రాణోఽస్తు (రెండు నాసికారంధ్రములు)**

**ఓం అక్ష్ణోర్మే చక్షురస్తు (రెండు నేత్రములు)**

**ఓం కర్ణయోర్మే శ్రోత్రమస్తు (రెండు చెవులు)**

**ఓం బాహ్వోర్మే బలమస్తు (రెండు భుజములు)**

**ఓం ఊర్వోర్మే ఓజోస్తు (రెండు తొడలు)**

**ఓం అరిష్టాని మేఽఙ్గాని, తనూస్తన్వా మే సహ సంతు ॥**

(సమస్త శరీరము)- పా.గృ.సూ. 1.3.25



## పృథ్వీ పూజనమ్ Planet Earth

మనకు అన్నం, నీరు, వస్త్రం, జ్ఞానం మొదలైన అనేక విధాలైన సౌకర్యాలన్నీ భూమినుండే లభిస్తున్నాయి. అటువంటి మాతృభూమి మనకు అన్నింటికంటే ఆరాధ్యమైనది. తల్లి మీద ఎంత ప్రేమ ఉంటుందో మాతృభూమి మీదకూడా అంతే శ్రద్ధ, భక్తి ఉండాలి. మాతృ ఋణాన్ని తీర్చుకోటానికి అవకాశాన్ని వెతుక్కోవాలి. ఆ తల్లికి బిడ్డలమైనందున ఆమె గుణములు ఓర్పు, సహనశీలత, ఔదార్యం వంటి దివ్యసంస్కారాలు మనకు లభిస్తునట్లు భావించాలి. పై గుణములన్నీ మనలో ఉన్నట్లు భావిస్తూ అక్షతలు, పుష్పాలు, నీరు తీసుకుని పూజించాలి లేక చేతితో స్పర్శించి నమస్కరించాలి

**ఓం పృథ్వి! త్వయా ధృతా లోకా, దేవి! త్వం విష్ణునా ధృతా।**

**త్వం చ ధారయ మాం దేవి! పవిత్రం కురు చాసనమ్॥**

--సం.ప్రం.

## fixed determination సంకల్పః

అందరు అక్షతలు పువ్వులు తీసికోవాలి. కుడిచేతిని ఎడమచేతిలో పెట్టుకోవాలి. మీమీ లక్ష్యాలను, ఉద్దేశ్యాలను స్థిరపరచుకోవాలి. వాటిని బయటకు చెప్పాలి. మంచి పనులను చెప్పి చేయడమే మంచిది. సంకల్పము వలన మనోబలం పెరుగుతుంది. మానసిక బలహీనత వల్ల చేసే చెడుపనులు అణచివేయబడతాయి. పైకి చెప్పడం వలన దైవీ శక్తులు మరియు సత్పురుషుల సహాయ సహకారాలు లభిస్తాయి. దైవసహకారం లభిస్తుంది. నడుమును నిటారుగా ఉంచుకోవాలి. కన్నులు మూసుకోవాలి. సందర్భానుసారంగా చెప్పిన చోట మనం కూడా మంత్రాన్ని వల్లించాలి.

**ఓం విష్ణుర్విష్ణుర్విష్ణుః శ్రీమద్భగవతో మహాపురుషస్య విష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య, అద్య శ్రీబ్రహ్మణో ద్వితీయే పరార్ధే శ్రీశ్వేతవారాహకల్పే, వైవస్వతమన్వంతరే, భూర్లోకే, జంబూద్వీపే, భారతవర్షే, భరతఖండే ఆర్యావర్తైకదేశాంతర్గతే, ......... క్షేత్రే,............ స్థలే ........ విక్రమాబ్దే ............సంవత్సరే మాసానాం మాసోత్తమేమాసే ........మాసే ......పక్షే**



**..........తిథౌ......... వాసరే........... గోత్రోత్పన్నః ........... నామాఽహం సత్ప్రవృత్తి - సంవర్ధనాయ, దుష్ప్రవృత్తి - ఉన్మూలనాయ, లోకకల్యాణాయ, ఆత్మకల్యాణాయ, వాతావరణ-పరిష్కారాయ, ఉజ్జ్వలభవిష్య కామనాపూర్తయే చ ప్రబలపురుషార్థం కరిష్యే, అస్మై ప్రయోజనాయ చ కలశాది- ఆవాహితదేవతా - పూజనపూర్వకమ్ - కర్మ సంపాదనార్థం సంకల్పం అహం కరిష్యే।** Changing yagnopaveeta

## ॥ యజ్ఞోపవీత పరివర్తనమ్ ॥

యజ్ఞోపవీతాన్ని "వ్రతబంధము" అని కూడ అంటారు. ఇది వ్రతబంధ జీవనానికి బాధ్యతను గుర్తు చేస్తుంది. ఇది ఒక పుణ్య ప్రతీక. యజ్ఞోపవీతాన్ని రెండు అరచేతులలోనికి తీసికోవాలి. నీటిని చల్లుతూ గాయత్రీ మంత్రాన్ని చదవాలి. ఈ విధంగా చేయడంవల్ల దానిలోని మలినాలు నశించిపోతున్నట్లు భావించాలి.

## ॥ యజ్ఞోపవీత ధారణమ్ ॥ Wearing

కొత్త యజ్ఞోపవీతాన్ని ధరించే సమయంలో గాయత్రి రూపాన్ని ధరిస్తున్నట్లుగా భావించాలి.

**ఓం యజ్ఞోపవీతం పరమం పవిత్రం,ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్**

**ఆయుష్యమగ్ర్యం ప్రతిముఞ్చ శుభ్రం,।యజ్ఞోపవీతం బలమస్తు తేజః**

**పార.గృ.సూ.2.2. ॥**

॥ జీర్ణోపవీత విసర్జనమ్ ॥

పాతబడిన యజ్ఞోపవీతాన్ని తీసివేయాలి.

**ఓం ఏతావద్దినపర్యంతం, బ్రహ్మ త్వం ధారితం మయా ।**

**జీర్ణత్వాత్తే పరిత్యాగో, గచ్ఛ సూత్ర యథా సుఖమ్ ॥**

## Sandawood Paste
## చందన ధారణం

అందరికీ గంధం అందించాలి. ప్రతి ఒక్కరు కుడిచేతి ఉంగరపు వ్రేలితో గంధం తీసికోవాలి. మస్తిష్కాన్ని ప్రశాంతంగాను, చల్లగాను, సుగంధ భరితంగాను ఉంచవలసిన అవసరాన్ని గంధం గుర్తుచేస్తూ ఉంటుంది. సద్భావనతో నిండి ఉన్న అంతఃకరణ సుగంధం వల్ల మనకి సంతోషం, ఇతరులకు ఆనందం లభిస్తుంది.

గంధం యొక్క ప్రయోజనాన్ని స్మరిస్తూ, మంత్రం చదువుతూ ఒకరికొకరు బొట్టు పెట్టుకోవాలి. గంధానికి చల్లదనాన్ని - సుగంధాన్ని ప్రసాదించిన మహాశక్తి యొక్క కృపవలన దాని తత్వములు మనకు లభిస్తున్నట్లుగా భావించాలి. చందనానికి ఈశ్వర సాన్నిధ్యం యొక్క అధికారం ఉన్నట్లే మనకు కూడా ప్రాప్తించాలి.

**ఓం చందనస్య మహత్పుణ్యం, పవిత్రం పాపనాశనం।**
**ఆపదాం హరతే నిత్యం, లక్ష్మీస్తిష్ఠతి సర్వదా॥**

## రక్షా సూత్రం Formulas Prodection

తోరపు దారాలను, అందరకీ అందించాలి. ఇది ఎన్నుకోబడే సూత్రం. దీనిని పురుషులు, పెండ్లికాని కన్యలు కుడిచేతికి కట్టించుకోవాలి. స్త్రీలు ఎడమచేతికి కట్టించుకోవాలి. రక్ష కట్టించుకునే చేతి పిడికిలి బిగించాలి. రెండవ చేతిని తలపై శిఖస్థానంలో ఉంచాలి. వ్రతశీలురుగా జీవించడానికిది సంకేతం. స్వీకరించిన బాధ్యతను పూర్తిగా నిర్వహిస్తానని అర్థము.

**ఓం వ్రతేన దీక్షామాప్నోతి, దీక్షయాఽఽప్నోతి దక్షిణామ్।**
**దక్షిణా శ్రద్ధామాప్నోతి, శ్రద్ధయా సత్యమాప్యతే॥** -11.30

## కలశపూజనం Vessel worship

కలశం బ్రహ్మాండానికి, విరాట్ బ్రహ్మకు, భూగోళానికి ప్రతీక. ఇది శాంతికి, సృష్టికి సందేశవాహకము. కలశరూపంలో ఉన్న బ్రాహ్మాండమునందు సమస్తదేవతలు సమిష్టిగా ఉంటారు. ఒక ప్రతినిధి అక్షతలు, పూలు తీసికొని కలశపూజ చేయాలి.



మిగిలిన వారందరూ భావనా పూర్వకంగా చేతులు జోడించి నమస్కరిస్తూ ఉండాలి.

**ఓం తత్వాయామి బ్రహ్మణా వందమానః, తదాశాస్తే యజమానో హవిర్భిః।**
**అహేడమానో వరుణెహ బోధ్యురుశ గ్వం, సమానఽఆయుః ప్రమోషీః।**

-18.49

**ఓం మనోజూతిర్జుషతామాజ్యస్య, బృహస్పతిర్యజ్ఞమిమం తనోత్వరిష్టం,**
**యజ్ఞగ్వం సమిమం దధాతు।విశ్వేదేవాసఽ**
**ఇహ మాదయంతామోఽంప్రతిష్ఠ॥**
**ఓం వరుణాయనమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।** -2.13
**గంధాక్షతం పుష్పాణి, ధూపం దీపం నైవేద్యం సమర్పయామి।**
**ఓం కలశస్థ దేవతాభ్యో నమః।**

## కలశ ప్రార్థనా Prayer for vessel

చేతులు జోడించి కలశంలో ప్రతిష్ఠింపబడిన దేవతలను ప్రార్థించాలి.

**ఓం కలశస్య ముఖే విష్ణుః, కంఠేరుద్రః సమాశ్రితః।**
**మూలే త్వస్య స్థితో బ్రహ్మ, మధ్యే మాతృగణాః స్మృతాః ॥1॥**
**కుక్షౌ తు సాగరాః సర్వే, సప్తద్వీపా వసుంధరా।**
**ఋగ్వేదోఽథ యజుర్వేదః, సామవేదో హ్యథర్వణః ॥2॥**
**అంగైశ్చ సహితాః సర్వే, కలశన్తు సమాశ్రితాః।**
**అత్ర గాయత్రీ సావిత్రీ, శాంతి పుష్టికరీ సదా ॥3॥**
**త్వయి తిష్ఠన్తి భూతాని, త్వయి ప్రాణాః ప్రతిష్ఠితాః।**
**శివః స్వయం త్వమేవాసి, విష్ణుస్త్వంచ ప్రజాపతిః ॥4 ॥**
**ఆదిత్యా వసవో రుద్రా, విశ్వేదేవాః సపైతృకాః।**
**త్వయి తిష్ఠంతి సర్వేపి యతః కామఫలప్రదా: ॥5 ॥**



**త్వత్ప్రసాదాదిమం యజ్ఞం, కర్తుమీహే జలోద్భవ।**
**సాన్నిధ్యం కురు మే దేవ। ప్రసన్నో భవ సర్వదా॥6 ॥**

## దీపపూజనమ్ Worship lamp

దీపం సర్వవ్యాపకమైన చైతన్యానికి ప్రతీక. ఆ జ్యోతి రూపమైన మహాచేతనం, పరమ ప్రకాశం యొక్క పూజ, ఆరాధన దీపం మాధ్యమం గా చేస్తాము.

**ఓం అగ్నిర్జ్యోతిర్జ్యోతిరగ్నిః స్వాహా।**
**సూర్యో జ్యోతిర్జ్యోతిః సూర్యః స్వాహా।**
**అగ్నిర్వర్చో జ్యోతిర్వర్చః స్వాహా।**
**సూర్యో వర్చో జ్యోతిర్వర్చః స్వాహా**
**।జ్యోతిః సూర్యః సూర్యో జ్యోతిః స్వాహా॥** - 3.9

## దేవావాహనం Divine Invocation

దైవీశక్తులు, ఆదిశక్తి, పరబ్రహ్మయొక్క విభిన్న ధారలు. సృష్టియొక్క సంతులిత వ్యవస్థ కొరకు ఈ విరాట్ సత్తా యొక్క విభిన్న చైతన్య ధారలు విభిన్న బాధ్యతలను నిర్వహిస్తూ ఉంటాయి. వీటన్నింటినీ కలిపి దైవశక్తులు అంటారు.

మొట్టమొదట గురు సత్తాను ఆవాహన చేయాలి. పరమాత్ముని దివ్యచేతనలో ఒక అంశము సాధకులకు మార్గదర్శనము మరియు సహయోగము చేయడానికి ఉంటుంది. కనుక అటువంటి గురుసత్తాను భావపూర్వకంగా ఆహ్వానించాలి.

**ఓం గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః, గురురేవ మహేశ్వరః।**
**గురురేవ పరబ్రహ్మా, తస్మై శ్రీ గురవే నమః ॥1॥**
**అఖండమండలాకారం, వ్యాప్తం యేన చరాచరమ్।**
**తత్పదం దర్శితం యెన, తస్మై శ్రీ గురవే నమః ॥2॥**

గు.గీ.43.45

**మాతృవత్ లాలయిత్రీ చ, పితృవత్ మార్గదర్శికా।**



**నమోస్తు గురుసత్తాయై, శ్రద్ధా-ప్రజ్ఞాయుతా చ యా ॥3॥**
**ఓం శ్రీ గురవే నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి,**

।

## గాయత్రీ పూజనమ్ Worship of Soham

వేదమాత, దేవమాత, విశ్వమాత, సద్జ్ఞానము సద్భావములకు అధిష్ఠాత్రి, సృష్టికి అధికారిణి, గాయత్రీమాతను భావనతో ఆహ్వానించాలి.

**ఓం ఆయాతు వరదె దేవి! త్ర్యక్షరే బ్రహ్మవాదిని।**
**గాయత్రిచ్ఛందసాం మాతః, బ్రహ్మయోనే నమోఽస్తు తే ॥4॥** సం. ప్ర.
**ఓం శ్రీ గాయత్ర్యై నమః। ఆవాహయామి, స్థాపయామి, ధ్యాయామి।**
**తతో నమస్కారం కరోమి।**
**ఓం స్తుతా మయా వరదా వేదమాతా, ప్రచోదయంతాం పావమానీ**
**ద్విజానాం। ఆయుః ప్రాణం ప్రజాం పశుం, కీర్తిం, ద్రవిణం**
**బ్రహ్మవర్చసం। మహ్యం దత్వా వ్రజత బ్రహ్మలోకమ్।**

అథర్వ. 19.71.1

ఇప్పుడు విభిన్న దైవశక్తులను ఆహ్వానించాలి. మంత్రంతో వర్ణించబడిన దేవశక్తులకు భావపూర్వకంగా నమస్కరించాలి.

**గణపతి- ఓం అభీప్సితార్థసిద్ధ్యర్థం పూజితో యః సురాసురైః।**
**సర్వవిఘ్నహరస్తస్మై గణాధిపతియే నమః ॥5॥**
**గౌరి- సర్వమంగళమాంగల్యే, శివే సర్వార్థ సాధికే।**
**శరణ్యే త్ర్యంబకే గౌరి, నారాయణి ! నమోస్తు తే ॥6॥**
**హరిః- శుక్లాంబరధరం దేవం, శశివర్ణం చతుర్భుజమ్।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్, సర్వవిఘ్నోపశాంతయే ॥7॥**
**సర్వదా సర్వకార్యేషు, నాస్తి తేషామ మంగలమ్।**
**యేషాం హృదిస్థో భగవాన్, మంగలాయతనో హరిః ॥8॥**

సప్తదేవతలు-వినాయకం గురుం భానుం, బ్రహ్మావిష్ణు మహేశ్వరాన్।
సరస్వతీం ప్రణౌమ్యాదౌ శాంతి కార్యార్థసిద్ధయే ॥9॥
పుండరీకాక్షుడు-మంగళం భగవాన్, విష్ణుః మంగలం గరుడధ్వజః।
మంగళం పుండరీకాక్షో, మంగలాయతనో హరిః 10॥

బ్రహ్మా : -
త్వం వై చతుర్ముఖో బ్రహ్మా, సత్యలోకపితామహః।
ఆగచ్ఛ మండలే చాస్మిన్, మమ సర్వార్థసిద్ధయే ॥11॥

విష్ణు :-
శాంతాకారం భుజగశయనం, పద్మనాభం సురేశం,
విశ్వాధారం గగనసదృశం, మేఘవర్ణం శుభాంగమ్।
లక్ష్మీకాంతం కమలనయనం యోగి భిర్ధ్యానగమ్యం,
వందే విష్ణుం భవభయహరం, సర్వలోకైకనాథం ॥12॥

శివుడు :-
వందే దేవముమాపతిం సురగురుం, వన్దే జగత్కారణం,
వందే పన్నగభూషణం మృగధరం, వందేపశూనాంపతిమ్।
వందే సూర్యశశాంకవహ్నినయనం, వందే ముకుందప్రియమ్,
వందే భక్తజనాశ్రయం చ వరదం, వందే శివం శంకరమ్ ॥13॥

త్ర్యంబకుడు : -
ఓం త్ర్యంబకం యజామహే,
సుగన్ధింపుష్టివర్ధనం। ఉర్వారుకమివ బంధనాన్,
మృత్యోర్ముక్షీయ మా2మృతాత్ ॥14॥

- 3.60

దుర్గా :- దుర్గే స్మృతా హరసి భీతిమశేషజంతోః,
స్వస్థై స్మృతా మతిమతీవ శుభాం దదాసి।
దారిద్ర్యదుఃఖభయహారిణి కా త్వదన్యా,



సర్వోపకారకరణాయ, సదార్ద్రచిత్తా ॥15॥

సరస్వతి :-
శుక్లాం బ్రహ్మవిచారసారపరమాం, ఆద్యాం జగద్వ్యాపినీం,
వీణాపుస్తకధారిణీమభయదాం, జాడ్యాంధకారాపహామ్।
హస్తే స్ఫాటికమాలికాం విదధతీం, పద్మాసనే సంస్థితామ్,
వందే తాం పరమేశ్వరీం భగవతీం, బుద్ధిప్రదాం శారదామ్ ॥16॥

లక్ష్మీ :-
ఆర్ద్రాం యః కరణీం యష్టిం, సువర్ణాం హేమమాలినీమ్।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం, జాతవేదో మఆవహ ॥17॥

కాళి :-
కాలికాం తు కలాతీతాం, కల్యాణహృదయాం శివామ్।
కల్యాణజననీం నిత్యం, కల్యాణీం పూజయామ్యహం ॥18॥

గంగ :-
విష్ణుపాదాబ్జసంభూతే, గంగే త్రిపథగామిని।
ధర్మద్రవేతి విఖ్యాతే, పాపం మే హర జాహ్నవి ॥19॥

తీర్థములు :-
పుష్కరాదీని తీర్థాని, గంగాద్యాః సరితస్తథా।
ఆగచ్ఛంతు పవిత్రాణి, పూజాకాలే సదా మమ ॥20॥

నవగ్రహాలు :-
బ్రహ్మమురారిస్త్రిపురాంతకారీ, భానుః శశీభూమిసుతో బుధశ్చ
గురుశ్చశుక్రః శనిరాహుకేతవః, సర్వేగ్రహాః
శాంతి కరా భవంతు ॥21॥

షోడశమాతృకలు :-
గౌరీ పద్మా శచీ మేధా, సావిత్రీ విజయా జయా।
దేవసేనా స్వధా స్వాహా, మాతరో లోకమాతరః ॥22॥



ధృతిః పుష్టిస్తథా తుష్టిః, ఆత్మనః కులదేవతా।
గణేశేనాధికా హ్యేతా వృద్ధౌ పూజ్యాశ్చ షోడశ ॥23॥

సప్తమాతృకలు :-
కీర్తి ర్లక్ష్మీ ధృతిర్మేధా, సిద్ధిః ప్రజ్ఞా సరస్వతీ।
మాంగల్యేషు ప్రపూజ్యాశ్చ, సప్తైతా దివ్యమాతరః ॥24॥

వాస్తుదేవుడు :-
నాగపృష్ఠ సమారూఢం, శూలహస్తం మహాబలమ్।
పాతాలనాయకం దేవం, వాస్తుదేవం నమామ్యహమ్ ॥25॥

క్షేత్రపాలుడు :-
క్షేత్రపాలాన్నమస్యామి, సర్వారిష్టనివారకాన్।
అస్య యాగస్య సిద్ధ్యర్థం, పూజయారాధితాన్ మయా ॥26॥

## All Divine సర్వదేవనమస్కారః Salute

దైవీశక్తుల మీద మనకున్న గౌరవాన్ని భక్తి శ్రద్ధలను ప్రకటిస్తూ మనస్సును వారిపై లగ్నంచేయడానికి చేసే ప్రక్రియ నమస్కారం. మన మనస్సు, అభిరుచులు దైవత్వానికి ప్రణమిల్లాలి. రెండు చేతులను జోడించి శిరస్సు వంచి నమస్కారం చేయాలి.

ఓం సిద్ధి బుద్ధి సహితాయ శ్రీమన్మహాగణాధిపతయే నమః।
ఓం లక్ష్మీ నారాయణాభ్యాం నమః।
ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః।
ఓం వాణీహిరణ్యగర్భాభ్యాం నమః।
ఓం శచీ పురందరాభ్యాం నమః।
ఓం మాతాపితృచరణ కమలేభ్యో నమః।
ఓం కులదేవతాభ్యో నమః।
ఓం ఇష్టదేవతాభ్యో నమః।



ఓం గ్రామదేవతాభ్యో నమః।
ఓం స్థాన దేవతాభ్యో నమః।
ఓం వాస్తుదేవతాభ్యో నమః।
ఓం సర్వేభ్యో దేవేభ్యో నమః।
ఓం సర్వేభ్యో బ్రాహ్మణేభ్యో నమః।
ఓం సర్వేభ్య స్తీర్థేభ్యో నమః।
ఓం ఏతత్కర్మ - ప్రధాన - శ్రీగాయత్రీ దేవ్యై నమః॥
ఓం పుణ్యం పుణ్యాహం దీర్ఘమాయురస్తు॥

## షోడశోపచార పూజనం 16 Thithis

దేవతలకు పదార్థాల అవసరం లేదు. పదార్థ సమర్పణ వల్ల మనలో వచ్చిన సమర్పణ భావన, శ్రద్ధతో దేవతలు సంతుష్టులవుతారు. అందువలన మిక్కిలి శ్రద్ధాభక్తులను చూపించాలి. దైవీశక్తులను వస్తుపదార్థాలతో సంపాదించలేము. ఒక ప్రతినిధి పూజ చేస్తూ ఉంటే మిగిలినవారు చేతులు జోడించి భక్తి శ్రద్ధలతో తాముకూడ చేస్తున్నట్లు భావించాలి.

ఓం సర్వేభ్యో దేవేభ్యో నమః।ఆవాహయామి। స్థాపయామి ॥1॥ ఆసనం సమర్పయామి॥2॥పాద్యం సమర్పయామి ॥3॥ అర్ఘ్యం సమర్పయామి ॥4॥ ఆచమనం సమర్పయామి ॥5॥ స్నానం సమర్పయామి ॥6॥ వస్త్రం సమర్పయామి ॥7॥ యజ్ఞోపవీతం సమర్పయామి ॥8॥ గంధం విలేపయామి ॥9॥ అక్షతాన్ సమర్పయామి ॥10॥ పుష్పాణి సమర్పయామి ॥11॥ ధూపం ఆఘ్రాపయామి ॥12॥ దీపం దర్శయామి ॥13॥ నైవేద్యం నివేదయామి ॥14॥ తాంబూలపూగీఫలాని సమర్పయామి ॥15॥ దక్షిణాం సమర్పయామి ॥16॥ సర్వాభావే అక్షతాన్ సమర్పయామి॥

తతో నమస్కారం కరోమి.

**ఓం నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే, సహస్రపాదాక్షిశిరోరు బాహవే।**
**సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే, సహస్రకోటీయుగధారిణే నమః॥**

## స్వస్తివాచనమ్ Swastik

యాజకులందరికీ అక్షతలు - పుష్పాలు చేర్చాలి. అందరూ కుడి చేతిలోనికి తీసికోవాలి. కొద్దిగా నీటిని వేసి కుడి చేతిని పైన, ఎడమ చేతిని క్రింద పెట్టుకోవాలి. లోక హితకరమైన, మంగళకరమైన విషయాలను మంత్రాల ద్వారా ప్రకటిస్తూ ఉండాలి. వాక్కుతో, ఉపకరణాలతో స్థూల జగత్తులో కావలసిన సద్భావాలను, మంచి కోర్కెలను వెల్లడిస్తూ ఉండడంవల్ల అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఈ అనుకూలత అనేది రెండు విధాలుగా ఉంటుంది. 1. అవాంఛనీయమైన వాటినుండి రక్షింపబడడం 2. వాంఛనీయ పరిస్థితిని కల్పించడం. నడుమును నిటారుగా ఉంచి కన్నులు మూసుకోవాలి. శ్రద్ధగా మంత్ర పఠనం, శ్రవణం జరగాలి.

**ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే, ప్రియాణాం త్వా**
**ప్రియపతి గ్ం హవామహే, నిధీనాం త్వా నిధి పతిగ్ం హవామహే,**
**వసోమమ। ఆహమజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్॥23.29**

**ఓం స్వస్తిన ఇంద్రో వృద్ధశ్రవాః, స్వస్తి నః పూషా విశ్వవేదాః।**
**స్వస్తి నస్తార్క్ష్యోఅరిష్టనేమిః, స్వస్తి నో బృహస్పతిర్దధాతు। 25.29**

**ఓం పయః పృథివ్యాం పయఓషధీషు, పయో దివ్యంతరిక్షే పయోధాః।**
**పయస్వతీః ప్రదిశః సన్తు మహ్యం॥**

**ఓం విష్ణో రరాటమసి విష్ణోః, శ్నప్త్రే స్థో విష్ణోః, స్యూరసి విష్ణోర్ధ్రువోసి,**
**వైష్ణవమసి విష్ణవే త్వా॥**
**- 5.21**

**ఓం అగ్నిర్దేవతా వాతో దేవతా, సూర్యో దేవతా - చంద్రమా దేవతా, వసవో**
**దేవతా రుద్రా దేవతా, ఆదిత్యా దేవతా మరుతో దేవతా, విశ్వేదేవా**
**దేవతా, బృహస్పతిర్దేవతేంద్రో దేవతా వరుణో దేవతా॥ - 14.20**

**ఓం ద్యౌః శాంతిరంతరిక్ష గ్ం శాంతిః, పృథివీ శాంతిరాపః,**



**శాంతిరోషధయః**
**శాంతిః వనస్పతయః శాంతిర్విశ్వేదేవాః, శాంతిర్బ్రహ్మ**
**శాంతిః సర్వ గ్ం శాంతిః, శాంతిరేవ శాంతిః, సా మా శాంతిరేధి॥**
**- 36.37**

**ఓం విశ్వాని దేవ సవితర్దురితాని పరాసువ। యద్భద్రం తన్నఆ సువ।**
**ఓం శాంతిః శాంతిః, శాంతిః॥ సర్వారిష్టసుశాంతిర్భవతు 30.3**

అక్షతలు, పూలు నుదుటికి తాకించాలి. మంత్రం పూర్తి అయిన తర్వాత పుష్పాక్షతలను అందరినుండి చిన్న పళ్లెంలోనికి తీసికోవాలి. ఆ పళ్లాన్ని పూజావేదిక మీదకు సమర్పించాలి. Protection sheids

## రక్షావిధానమ్

ముఖ్య యజమాని ఎడమ చేతిలోనికి అక్షతలు తీసికొని లేచినిలబడాలి. విఘ్నకారక తత్వాలు 10 దిశలయందు ఉండవచ్చు. వాటిని తొలగించడానికి సంసిద్ధతను తెలుపుతున్నట్లుగా మంత్రపూతమైన అక్షతలను పది దిక్కులయందు చల్లాలి. దుష్టశక్తులను అడ్డుకునే శక్తియుక్తులను ప్రసాదించుమని భగవంతుని కోరుకోవడం కూడా ఈ ప్రక్రియలో మిళితమై ఉంటుంది. ఏ దిక్కును గురించి మంత్రం చెపుతుంటే ఆదిక్కుకు అక్షతలను వేయాలి.

**ఓం పూర్వే రక్షతు వారాహః, ఆగ్నేయ్యాం గరుడధ్వజః।**
**దక్షిణే పద్మనాభస్తు, నైఋత్యాం మధుసూదనః ॥1॥**
**పశ్చిమే చైవ గోవిందో, వాయవ్యాం తు జనార్దనః।**
**ఉత్తరే శ్రీపతీ రక్షేద్, ఐశాన్యాం హి మహేశ్వరః ॥2॥**
**ఊర్ధ్వం రక్షతు ధాతా వో, హ్యధోఽనన్తశ్చ రక్షతు।**
**అనుక్తమపి యత్ స్థానం రక్షత్వీశో మమాద్రిధృక్ ॥3॥**
**అపసర్పన్తు తే భూతా, యే భూతా భూమిసంస్థితాః॥**
**యే భూతా విఘ్నకర్తారః, తేగచ్ఛన్తు శివాజ్ఞయా ॥4॥**
**అపక్రామన్తు భూతాని, పిశాచాః సర్వతో దిశమ్।**
**సర్వేషామవిరోధేన, యజ్ఞకర్మ సమారభే ॥5॥**



## అగ్నిస్థాపనమ్

